నేడు చంద్రగ్రహణం

మెల్‌బోర్న్: 2029 వరకు కనిపించని చివరి చంద్రగ్రహణం మంగళవారం దర్శనం ఇవ్వనుంది. తదుపరి చంద్రగ్రహణం 2028 డిసెంబర్31– 2029 జనవరి1న దర్శనం ఇవ్వనుంది. భారత దేశంలో సాయంత్రం 3.20 గంటలకు ప్రారంభమై 6.46 గంటలకు ముగుస్తుంది. ఆస్ట్రేలియా, అయోటిఅరోయా న్యూజిలాండ్‌ల్లో ఈ గ్రహణం స్పష్టంగా కనిపిస్తుంది. ఈ గ్రహణ సమయంలో చంద్రుడు ఎరుపు రంగులో కనిపిస్తాడు కాబట్టి బ్లడ్‌మూన్ అని పిలుస్తారు. హోలీ పండగ రోజున ఈ గ్రహణం ఏర్పడుతుండడం విశేషం. భూమి ఛాయ లోకి చంద్రుడు చేరడానికి 75 నిమిషాలు పడుతుందని, దానిని పాక్షిక గ్రహణ దశ అంటారని, చంద్రుడు పూర్తిగా ఎర్రబడడానికి గంట సమయం పడుతుందని మరో 75 నిమిషాల తరువాత ఛాయ నుంచి చంద్రుడు బయట పడి పూర్తి వికాసంతో ప్రకాశిస్తాడని ఖగోళ శాస్త్రవేత్తలు తెలిపారు. భారత దేశంలో ముఖ్యంగా తూర్పు ఈశాన్య ప్రాంతాల్లో సాయంత్రం వేళ చంద్రోదయ సమయంలో కనిపిస్తుంది. పశ్చిమ ఆస్ట్రేలియాలోని చాలా ప్రాంతాల్లో గ్రహణం చంద్రుడు దిగ్మండలం కింద ఉండటంతో ప్రారంభమవుతుంది. ఆస్ట్రేలియా మినహా మిగతా ప్రాంతాల్లో గ్రహణం సాయంత్రం ప్రారంభమవుతుంది. న్యూజిలాండ్‌లో రాత్రి 10.50కి గ్రహణం ప్రారంభం కానుంది. తదుపరి రక్త చంద్రుడ్ని దర్శించడానికి మూడేళ్లు నిరీక్షించవలసి ఉన్నందున మంగళవారం సాయంత్రం గ్రహణం స్పష్టంగా కనిపించేలా ఆకాశం నిర్మలంగా ఉంటుందని నిరీక్షిస్తున్నారు.

వందేళ్ల తర్వాత హోలీ రోజు చంద్రగ్రహణం

ఈ ఏడాదిలో తొలి చంద్రగ్రహణం మంగళవారం(మార్చి 3) సంభవించనుంది. ఆధ్యాత్మికంగా, జ్యోతిష్యపరంగా ఈ గ్రహణం ప్రాధాన్యత సంతరించుకుంది అన్నది పండితుల ఉవాచ. దాదాపు వందేళ్ల తర్వాత హోలీ పండుగ రోజున ఈ గ్రహణం ఏర్పడుతోంది.

నేడు తిరుమల ఆలయం మూసివేత

చంద్రగ్రహణం కారణంగా మంగళవారం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ తలుపులను మూసివేస్తు న్నట్లు టిటిడి అధికారులు సోమవారం ప్రకటించారు. చంద్రగ్రహణ ప్రభావం కారణంగా మంగళవారం ఉదయం 9 గంటల నుంచి రాత్రి 7.30 గంటల వరకు ఆలయాన్ని పూర్తిగా మూసివేస్తారు. ఈ నేపథ్యంలో మంగళవారం జరగాల్సిన విఐపి బ్రేక్ దర్శనాలు, ఆర్జిత సేవలు, ప్రత్యేక ప్రవేశ దర్శనాలను అధికారులు పూర్తిగా రద్దు చేశారు. సోమవారం రాత్రి వరకు మాత్రమే భక్తులను క్యూలైన్లలోకి అనుమతించనున్నారు. అలాగే తిరుప తిలో జారీ చేసే మంగళవారం కోటా సర్వదర్శనం టోకెన్లను కూడా రద్దు చేస్తున్నట్లు టిటిడి స్పష్టపర్చింది. మరోవైపు, తిరుమలలో భక్తుల రద్దీ పెరి గింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని కంపార్టుమెంట్లన్నీ నిండిపోయి, భక్తులు వెలుపల ఉన్న క్యూలైన్ల వరకు వేచి ఉన్నారు.

ఎపి సిఎం చంద్రబాబు ఎక్స్ ఆఫీషియో ప్రత్యేక సిఎస్ బాధ్యతల స్వీకరణ

మన తెలంగాణ/హైదరాబాద్ : ఎపి సిఎం చంద్రబాబు ఎక్స్ అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కె విజయానంద్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఫిబ్రవరి 28న సిఎస్‌గా విజయానంద్ పదవీ విరమణ చేయగా ప్రభుత్వం విజయానంద్‌ను సిఎం ఎక్స్‌అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ని యమించింది. ఈ నేపథ్యంలో సచివాలయంలోని తొలి అంతస్తులో ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు.

మాజీ హోం మంత్రి మహమూద్ అలీ, మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య తమ పుట్టిన రోజు సందర్భంగా సోమవారం ఎర్రవెల్లి నివాసంలో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌ను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. వారికి కెసిఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

కల్తీ పాలు తాగిన వారిలో కిడ్నీ వ్యాధులు

యూరియా, సీరమ్‌క్రియాటినిన్ పెరిగినట్లు గుర్తించిన వైద్యులు

మన తెలంగాణ/హైదరాబాద్ : ఎపిలోని తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలో కల్తీ పాలు సేవించి పదుల సంఖ్యలో ప్రజలు అస్వస్థతకు గురైన ఘటనపై వైద్య ఆరోగ్య శాఖ హెల్త్ బులిటిన్ సోమవారం విడుదల చేసింది. పాలు తాగిన వారి రక్తంలో యూ రియా, సీరమ్ క్రియాటినిన్ స్థాయిలు అసాధారణంగా పెరిగినట్లు వైద్యులు గుర్తించారు.

ఇది నేరుగా మూత్ర పిండాల వై ఫల్యానికి దారి తీస్తుందని, పాలల్లో కలిపిన అత్యంత విషపూరిత పదార్థాల వల్లే ఇలా జరిగిందని ప్రాథమిక ఎపి డెమియాలజికల్ పరిశీలనలో నిర్ధారించారు. ఈ కల్తీ పా లు కోరుకొండ మండలంలోని నరసాపురం గ్రామంలో ఉన్న 'వర లక్ష్మీ మిల్క్ డెయిరీ' నుంచి సరఫరా అయినట్లు అధికారులు గుర్తించారు. సదరు డెయిరీ నుంచి సుమా రు 106 కుటుంబాలకు ఈ పాలు అందినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. దీనిపై తక్షణమే స్పందించిన ప్రభుత్వం, ఆ డెయి రీ నుంచి పాల సరఫరాను నిలిపివేయడంతో పాటు ప్లాంట్‌ను సీజ్ చేసింది. బాధి తుల్లో ఎక్కువ శాతం లాలాచెరువు ప్రాం తానికి చెందినవారు ఉన్నట్లు బులిటిన్‌లో వెల్లడించారు. ప్రస్తు తం ఆసుపత్రిలో చికిత్స పొం దుతున్న 15మంది బాధితుల్లో 11 మందికి వెంటిలేటర్లపై ఉంచి చికిత్స అందిస్తున్నారు.

సైబర్ కేటుగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

హోలీ వేళ పోలీసుల హెచ్చరిక

మన తెలంగాణ/హైదరాబాద్: హోలీ పండుగవేళ సైబర్ మోసాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో(టిజిసిఎస్‌బి) డైరెక్టర్ శిఖా గోయెల్ సోమవారం ఓ ప్రకటనలో హెచ్చరించారు. వాట్సప్, ఎస్ఎంఎస్ సోషల్ మీ డియా, మెయిల్ ద్వారా భారీ డిస్కౌంట్లతో హోలీ ఆఫర్లు, కలర్స్, గిఫ్ట్ హ్యాంపర్లు, పార్టీ పాస్‌లు, ఆన్‌లైన్ ఫుడ్, స్వీట్స్ డెలివరీ డీల్స్, క్యాష్‌బాక్ లింకులు వంటి నకిలీ సందేశాలు సైబర్ నేరగాళ్లు పం పుతున్నారని చెప్పారు. ఈ లింకులు నకిలీ వెబ్‌సైట్లకు తీసుకెళ్లి హానికరమయిన ఏపికెలను డౌన్‌లోడ్ చేయిస్తాయని వివరించారు. ఓటిపిలలు, కార్డ్ వివరాలు, లాగిన్ సమాచారాన్ని నేరగాళ్లు సేకరిస్తారని, తరువాత వాటిని వినియోగించి పరిచయస్థులను కూడా మోసం చేస్తారని పేర్కొన్నారు. తెలియని మెసెజ్‌లకు, అనదీకృత వెబ్ సైట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ మో సం జరిగితే వెంటనే 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

తిరుమల క్యూలైన్‌లో భక్తుల ఘర్షణ

మన తెలంగాణ/హైదరాబాద్ : తిరుమలలో భక్తుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. శ్రీవారి దర్శనానికి వెళ్తుండగా క్యూలైన్‌లో రెండు కుటుంబాల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఈ వివాదం కాస్త చిలికి చిలికి గాలివానలా మారడంతో రెండు కుటుంబాలు క్యూలైన్‌లోనే పరస్పరం దాడు లకు తెగబడ్డాయి. దీంతో తోటి భక్తులు తీవ్ర భయాందోళనకు లోనయ్యా రు. గమనించిన శ్రీవారి సేవకులు వెంటనే టిటిడి విజిలెన్స్, పోలీసులకు సమాచారం అందజేశారు. వెంటనే హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్న టిటిడి అధికారులు భక్తులకు సర్ధిచెప్పారు. అనంతరం ఘర్షణకు దారితీసిన పరిస్థితులపై అధికారులు ఆరా తీశారు. మిగిలిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడి కావాల్సి ఉంది.

ఫారం నెం. URC-2
చట్టంలోని షెడ్యూల్-XXI యొక్క పార్ట్-I క్రింద రిజిస్ట్రేషన్ గురించి తెలియజేయు ప్రకటన
(కంపెనీల చట్టము, 2013లోని సెక్షన్ 374 (బి) కు మరియు కంపెనీల (రిజిస్ట్రేషన్ ఆఫ్ రూల్స్, 2014లోని రూల్ 4(1)కు అనుసరించి).

1. ఈ నోటీసు ద్వారా తెలియజేయడమేమనగా కంపెనీల చట్టము, 2013లోని సెక్షన్ 366 యొక్క సబ్‌సెక్షన్ (2) అనుసరించి మెస్సర్స్. 3ఎస్ సొల్యూషన్స్ భాగస్వామ్య సంస్థ 3ఎస్ సొల్యూషన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో పేర్ల ద్వారా లిమిటెడ్ కంపెనీగా కంపెనీల చట్టం 2013 లోని కంపెనీలు XXIలోని పార్ట్-I క్రింద నమోదు కావడానికి ఈ తేది నుండి పదిహేను రోజుల తర్వాత, అయితే ఈ తేది నుండి మున్ముందు రోజులు ముగియకుండా ముందుగా రిజిస్ట్రార్, సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్ (CRC), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ (IICA), ప్లాట్ నెం. 6, 7, 8, సెక్టార్ 5, ఐఎంటి మానెసర్, గుర్గావ్ జిల్లా, హర్యానా, పిన్‌కోడ్ - 122050 వారికి దరఖాస్తు చేయుటకు ప్రతిపాదించినారు.
2. కంపెనీ యొక్క ప్రధాన అంశములు ఈ క్రింది విధముగా ఉన్నవి :
i. రోలింగ్ పరికరాలు రిగుమతి పరియు ఎగుమతి కొనుగోలు మరియు అద్దెకు లక్ష్యంగా ఉన్న లేదా ఏదైనా ఇతర అనుబంధ వ్యాపారం లేదా భాగస్వాముల మధ్య అంగీకరించిన విధంగా వ్యాపారంలో పూర్తిగా భాగస్వామ్య సంస్థగా మెస్సర్స్ 3ఎస్ సొల్యూషన్స్ వ్యాపారం చేయడమే.
3. ప్రతిపాదిత కంపెనీ యొక్క ముఖ్యాలయం తెలంగాణలోని మరియు అర్బన్ లిమిట్ ఆఫ్ అరోకియమేజర్ బాడీ ఇ.నెం. 3-6-వి/196/3ఎఫ్, ప్లాట్ నెం. 196, 3వ అంతస్తు, తేజాస్ నిలయం, వినోబానందనగర్ కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్ - 500072 వద్ద ఉన్న కార్యాలయంలో తమిళ్ చేసుకొనవచ్చును.
4. ఈ దరఖాస్తుపై అభ్యంతరం వ్యక్తం చేసే ఎవరైనా తమ అభ్యంతరాలను దాని రిజిస్ట్రార్ కార్యాలయం పేర్కొన కంపెనీకి రాసేలా ఈ నోటీసు ప్రచురించిన తేదీ నుండి పదై ఒక్క రోజులలోపు, రిజిస్ట్రార్, సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్ (CRC), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ (IICA), ప్లాట్ నెం. 6, 7, 8, సెక్టార్ 5, ఐఎంటి మానెసర్, గుర్గావ్ జిల్లా (హర్యానా), పిన్ కోడ్ - 122050 వద్ద రిజిస్ట్రార్‌కంగా తెలియజేయవచ్చును ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

తేదీ: 03 మార్చి, 2026
ప్రదేశం: హైదరాబాద్ దరఖాస్తుదారు పేరు(లు)
మెస్సర్స్ 3ఎస్ సొల్యూషన్స్ తరపున
1. వెల్లియర్ శ్రీరామ్ (భాగస్వామి)
2. దక్షిణం హర్షిని (భాగస్వామి)
3. భక్తి నివేదిత (భాగస్వామి)
4. ముప్పన కొండలరావు (భాగస్వామి)
5. నరిశెట్టి నీరజ (భాగస్వామి)
6. నిప్పని హైమావతి (భాగస్వామి)

డెబ్ట్ రికవరీ ట్రిబ్యునల్
హైదరాబాద్-2, 1వ అంతస్తు, శ్రీనివాస కాంప్లెక్స్, హోటల్ ప్యాలెస్ పైట్స్ అర్బంగ్, అబిడ్స్, హైదరాబాద్.

O.A. No. 751 OF 2025

డెబ్ట్ రికవరీ ట్రిబ్యునల్ (ప్రొసీజర్) రూల్, 1993 లోని రూల్ 5 లో సబ్ రూల్ (2ఎ) తో చదువబడే చట్టంలోని సెక్షన్ 19 లోని సబ్ సెక్షన్ (4) క్రింద సమన్లు,

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,
మధురానగర్ బ్రాంచ్, # 8-3-224/2/101, #1, #2, #3, ఎం ఆర్ కాంప్లెక్స్, యూసుఫ్‌గూడ మెయిన్ రోడ్, మధురానగర్, హైదరాబాద్- 500045, టి.ఎస్.
మరియు
మెస్సర్స్ ఎస్ ఎస్ అగ్రో ప్రైడింగ్,
దీనిలో వారికి
1) మెస్సర్స్ ఎస్ ఎస్ అగ్రో ప్రైడింగ్,
ప్రొప్రైటర్: శ్రీ గొర్ల మోహన్ కుమార్, ప్లాట్ నెం.45, సర్వే నెం.74, 1వ అంతస్తు, ఎంఆర్ఎల్ఎస్ హబ్ 45, హైదరాబాద్ గాంధీ రోడ్, మారేడ్‌పల్లి, హైదరాబాద్- 500081, టి.ఎస్.
2) శ్రీ గొర్ల మోహన్ కుమార్,
ప్రొప్రైటర్: మెస్సర్స్ ఎస్ ఎస్ అగ్రో ప్రైడింగ్, # 30-225/6, విష్ణుపురి నగర్, ఓల్డ్ నల్లకుంట, మల్కాజిగిరి, హైదరాబాద్- 500045, టి.ఎస్.
3) శ్రీ జి ఎస్ ఎ కృష్ణ మూర్తి,
తండ్రి లేట్ జి. వెంకయ్య, # 8-2-230/4/1, వెంకటగిరి, యూసుఫ్‌గూడ, హైదరాబాద్-500045, టి.ఎస్.
...ప్రతివాదులు.

ప్రత్యామ్నాయ సేవల ద్వారా వార్తా పత్రిక ప్రచురణల తేదీ. 06-02-2026 న రిజిస్ట్రార్, డిఆర్టి-2 సమక్షంలో ఓ.ఎ.నెం.751 ఆఫ్ 2025 జారీచేయబడినది.

గౌరవనీయ ట్రిబ్యునల్-2, వారు సమన్లనోటీసు జారీ చేయబడ్డారు. సదరు దరఖాస్తుపై చట్టంలోని సెక్షన్ 19(4) క్రింద ప్రత్యామ్నాయ సేవల ద్వారా వార్తా పత్రికలలో ప్రచురించడం ద్వారా, బ్యాంకుకు బకాయి ఉన్న రుణాల రికవరీ మరియు ఫైనాన్షియల్ ఆస్సెట్స్‌మ్యాన్స్ యాక్ట్, 1993 లోని సెక్షన్ 19 సబ్-సెక్షన్ (4) కు సంబంధించి, రూ. 49,93,383/- బకాయిలను వసూలు చేయుటకు మీకు వ్యతిరేకంగా పైన తెలిపిన ఓ.ఎ. రాశులు చేయబడ్డాయని.

ప్రతివాదులు ఈ క్రింది విధంగా నోటీకించబడ్డారు:
(i) కోరిన ఉపశమనమును ఎందుకు మంజూరు చేయరాదో ఈ సమన్లు జారీ చేసిన **మీపై రోజులోగా** కారణము తెలుపవలసిందిగా కోరబడ్డారు.
(ii) ఒరిజినల్ దరఖాస్తులోని క్ర.సం.3ఎ క్రింద దరఖాస్తుదారు దాఖలా పేర్కొన్న ఆస్తులు మరియు ఆస్తులను కాకుండా ఇతర ఆస్తులు లేదా ఆస్తుల వివరములు తెలియజేయవలెను.
(iii) ఆస్తుల అటాచ్‌మెంట్ కొరకు దరఖాస్తు యొక్క పెండింగ్‌లో ఉన్న విచారణ మరియు పరిష్కారం, ఒరిజినల్ దరఖాస్తు యొక్క క్ర.సం.3ఎ క్రింద పైదిలిన సెక్యూర్డ్ ఆస్తులు లేదా ఆస్తుల మరియు ఆస్తులో వ్యవహరించుట లేదా విక్రయించుట నుండి మీరు నిషేధించబడినారు.
(iv) ట్రిబ్యునల్ వారి ముందస్తు అనుమతి లేకుండా ఒరిజినల్ దరఖాస్తులోని క్ర.సం.3ఎ క్రింద పేర్కొన్న లేదా వెల్లడించిన ఇతర ఆస్తులు మరియు ఆస్తులు మరియు/ లేదా సెక్యూరిటీ ఇంటరెస్ట్ కల్పించబడిన ఏవేని ఆస్తులతో సాధారణ వ్యాపార వర్తనలో కాకుండా అమ్మకము, లీజు లేదా ఇతర విధములైన బదిలీలను మీరు చేయరాదు.
(v) అట్టి ఆస్తులపై సెక్యూరిటీ ఇంటరెస్ట్ కలిగిన బ్యాంకు లేదా ఆర్థిక సంస్థ వద్ద నిర్వహించబడుతున్న ఖాతాలో అట్టి అమ్మకం ప్రోసీడ్స్ డిపాజిట్ మరియు సాధారణ వ్యాపార లావాదేవీలలో సెక్యూర్డ్ ఆస్తులు లేదా ఇతర ఆస్తులు మరియు ఆస్తుల అమ్మకం ద్వారా వసూలైన అమ్మకం ప్రోసీడ్స్ కొరకు మీరు లెక్క చెప్పవలసి ఉంటుంది.

మీరు దరఖాస్తుదారునికి అందించిన దాని కాపీతో వ్రాతపూర్వక స్టేట్‌మెంట్‌ను దాఖలు చేయాలని మరియు రిజిస్ట్రార్, డెబ్ట్ రికవరీ ట్రిబ్యునల్-2 సమక్షంలో తేది. 06-04-2026 న ఉదయం 10-30 గంటలకు హాజరు కావాలని మీరు ఆదేశించబడినారు, విఫలమైనచో మీ గైర్హాజరు వేళలో దరఖాస్తును విచారించి తుది నిర్ణయం తీసుకొనెదరు.

తేది. 06 ఫిబ్రవరి, 2026 న ఈ ట్రిబ్యునల్ సీలు వేసి నా ద్వారా జారీ చేయడమైనది.

సమన్లు జారీ చేయుటకు అధీకృత అధికారి యొక్క సంతకం.

డెబ్ట్ రికవరీ ట్రిబ్యునల్
హైదరాబాద్-2, 1వ అంతస్తు, శ్రీనివాస కాంప్లెక్స్, హోటల్ ప్యాలెస్ పైట్స్ అర్బంగ్, అబిడ్స్, హైదరాబాద్.

O.A. No. 09 OF 2026

డెబ్ట్ రికవరీ ట్రిబ్యునల్ (ప్రొసీజర్) రూల్, 1993 లోని రూల్ 5 లో సబ్ రూల్ (2ఎ) తో చదువబడే చట్టంలోని సెక్షన్ 19 లోని సబ్ సెక్షన్ (4) క్రింద సమన్లు,

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,
మధురానగర్ బ్రాంచ్, # 8-3-224/2/101, #1, #2, #3, ఎం ఆర్ కాంప్లెక్స్, యూసుఫ్‌గూడ మెయిన్ రోడ్, మధురానగర్, హైదరాబాద్- 500045, టి.ఎస్.
మరియు
మెస్సర్స్ ఆర్ ఆర్ ఇండస్ట్రీస్ & ఇతరులు,
దీనిలో వారికి
1) మెస్సర్స్ ఆర్ ఆర్ ఇండస్ట్రీస్, ప్రొప్రైటర్: మేకల శ్రీనివాస్, ప్లాట్ నెం. 182, 1వ అంతస్తు, హనీమూన్ కాలనీ, కూకట్‌పల్లి, మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా- 500072.
2) మరియు మెస్సర్స్ ఆర్ ఆర్ ఇండస్ట్రీస్, ప్రొప్రైటర్: శ్రీ మేకల శ్రీనివాస్, ప్లాట్ నెం.ఎల్-11/1, సర్వే నెం.588 నుండి 630, జవహర్-అర్బన్, రాజీవ్‌నగర్ గ్రామం మరియు మండలం, (పూర్వపు బాలానగర్ మండలం), మహబూబ్ నగర్ జిల్లా- 509301, టి.ఎస్.
3) శ్రీ మేకల శ్రీనివాస్, తండ్రి లేట్ మేకల కొమరయ్య, వయస్సు 52 సంవత్సరాలు, హిందువు, ప్లాట్ నెం. 242, శ్రీకృష్ణ నిలయం, విఠల్ పార్క్ దగ్గర, అశోకనగర్ నగర్, కూకట్‌పల్లి, మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా- 500076.
3) శ్రీ మేకల శ్రీనివాస్, భర్త మేకల శ్రీనివాస్, వయస్సు 49 సంవత్సరాలు, మహిళ, ఇ.నెం.4-32-118, ప్లాట్ నెం.218/ఎ, 1వ ఫేజ్, పోచమ్మ దేవాలయం దగ్గర, ఆల్విన్ కాలనీ, కూకట్‌పల్లి, మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా- 500072.
...ప్రతివాదులు.

ప్రత్యామ్నాయ సేవల ద్వారా
తేది. 23-02-2026 న రిజిస్ట్రార్, డిఆర్టి-2 సమక్షంలో ఓ.ఎ.నెం.09 ఆఫ్ 2026 జారీచేయబడినది.

గౌరవనీయ ట్రిబ్యునల్-2, వారు సమన్లనోటీసు జారీ చేయబడ్డారు. సదరు దరఖాస్తుపై చట్టంలోని సెక్షన్ 19(4) క్రింద ప్రత్యామ్నాయ సేవల ద్వారా వార్తా పత్రికలలో ప్రచురించడం ద్వారా, బ్యాంకుకు బకాయి ఉన్న రుణాల రికవరీ మరియు ఫైనాన్షియల్ ఆస్సెట్స్‌మ్యాన్స్ యాక్ట్, 1993 లోని సెక్షన్ 19 సబ్-సెక్షన్ (4) కు సంబంధించి, రూ.28,66,176/- బకాయిలను వసూల చేయుటకు మీకు వ్యతిరేకంగా పైన తెలిపిన ఓ.ఎ. రాశులు చేయబడ్డాయని.

ప్రతివాదులు ఈ క్రింది విధంగా నోటీకించబడ్డారు:
(i) కోరిన ఉపశమనమును ఎందుకు మంజూరు చేయరాదో ఈ సమన్లు జారీ చేసిన **మీపై రోజులోగా** కారణము తెలుపవలసిందిగా కోరబడ్డారు.
(ii) ఒరిజినల్ దరఖాస్తులోని క్ర.సం.3ఎ క్రింద దరఖాస్తుదారు దాఖలా పేర్కొన్న ఆస్తులు మరియు ఆస్తులను కాకుండా ఇతర ఆస్తులు లేదా ఆస్తుల వివరములు తెలియజేయవలెను.
(iii) ఆస్తుల అటాచ్‌మెంట్ కొరకు దరఖాస్తు యొక్క పెండింగ్‌లో ఉన్న విచారణ మరియు పరిష్కారం, ఒరిజినల్ దరఖాస్తు యొక్క క్ర.సం.3ఎ క్రింద పైదిలిన సెక్యూర్డ్ ఆస్తులు లేదా ఆస్తుల మరియు ఆస్తులో వ్యవహరించుట లేదా విక్రయించుట నుండి మీరు నిషేధించబడినారు.
(iv) ట్రిబ్యునల్ వారి ముందస్తు అనుమతి లేకుండా ఒరిజినల్ దరఖాస్తులోని క్ర.సం.3ఎ క్రింద పేర్కొన్న లేదా వెల్లడించిన ఇతర ఆస్తులు మరియు ఆస్తులు మరియు/ లేదా సెక్యూరిటీ ఇంటరెస్ట్ కల్పించబడిన ఏవేని ఆస్తులతో సాధారణ వ్యాపార వర్తనలో కాకుండా అమ్మకము, లీజు లేదా ఇతర విధములైన బదిలీలను మీరు చేయరాదు.
(v) అట్టి ఆస్తులపై సెక్యూరిటీ ఇంటరెస్ట్ కలిగిన బ్యాంకు లేదా ఆర్థిక సంస్థ వద్ద నిర్వహించబడుతున్న ఖాతాలో అట్టి అమ్మకం ప్రోసీడ్స్ డిపాజిట్ మరియు సాధారణ వ్యాపార లావాదేవీలలో సెక్యూర్డ్ ఆస్తులు లేదా ఇతర ఆస్తులు మరియు ఆస్తుల అమ్మకం ద్వారా వసూలైన అమ్మకం ప్రోసీడ్స్ కొరకు మీరు లెక్క చెప్పవలసి ఉంటుంది.

మీరు దరఖాస్తుదారునికి అందించిన దాని కాపీతో వ్రాతపూర్వక స్టేట్‌మెంట్‌ను దాఖలు చేయాలని మరియు రిజిస్ట్రార్, డెబ్ట్ రికవరీ ట్రిబ్యునల్-2 సమక్షంలో తేది. 06-04-2026 న ఉదయం 10-30 గంటలకు హాజరు కావాలని మీరు ఆదేశించబడినారు, విఫలమైనచో మీ గైర్హాజరు వేళలో దరఖాస్తును విచారించి తుది నిర్ణయం తీసుకొనెదరు.

తేది. 23 ఫిబ్రవరి, 2026 న ఈ ట్రిబ్యునల్ సీలు వేసి నా ద్వారా జారీ చేయడమైనది.

సమన్లు జారీ చేయుటకు అధీకృత అధికారి యొక్క సంతకం.

బ్యాంక్ ఆఫ్ ఇండియా BOI
అమీర్‌పేట్ బ్రాంచ్
షాప్ నెం. 4, జారుసూరి ప్లాజా, ఆదిత్య ఎన్‌క్లేవ్ ఎదురుగా, అమీర్‌పేట్, హైదరాబాద్ - 500038.
ఫోన్ నెం. 040-66636222, 23730894, ఫ్యాక్స్: 040-23751043
ఇమెయిల్ : Ameerpet.Telangana@bankofindia.co.in

స్వాధీనతా ప్రకటన
(రూల్ 8(1) క్రింద రాయితీ కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 సంలగ్న రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకందారు **తేది: 30.10.2025**తో జారీ చేసిన **డిమాండ్ నోటీసు** ప్రకారం రుణగ్రహీతలైన **శ్రీ రెమ్మనపూడి వెంకట రమణా రావు మరియు శ్రీమతి శ్రీదేవి రెమ్మనపూడి** వారిని నోటీసులో తెలిపిన బకాయి **రూ. 37,41,551.10 (రూపాయలు ముప్పై ఏడు లక్షల నలభై ఒక్క వేల ఐదు వందల యాభై ఒకటి మరియు పైసలు పది మాత్రమే)** ప్లస్ 9.85% వంతున సాలుకు వడ్డీ ప్లస్ తేది: 28.10.2025 నుండి వర్తింపుతో డిఫాల్ట్ మొత్తముపై సాలుకు 2% అపరాధ వడ్డీ ప్లస్ నెలవారీ వాయిదాలలో గృహ రుణము మరియు వ్యక్తిగత రుణంపై వ్యయాలు మరియు **రూ. 97,935.80/- (రూపాయలు తొంభై ఏడు వేల తొమ్మిది వందల ముప్పై ఐదు మరియు పైసలు ఎనభై మాత్రమే)** ప్లస్ 8.35% వంతున సాలుకు వడ్డీ ప్లస్ తేది: 28.10.2025 నుండి వర్తింపుతో డిఫాల్ట్ మొత్తముపై సాలుకు 2% అపరాధ వడ్డీ ప్లస్ నెలవారీ వాయిదాలలో గృహ రుణము మరియు వ్యక్తిగత రుణంపై వ్యయాలు సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

సదరు రుణగ్రహీతలు శ్రీ రెమ్మనపూడి వెంకట రమణా రావు మరియు శ్రీమతి శ్రీదేవి రెమ్మనపూడి బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు ఈ క్రింద తెలిపిన ఆస్తిని తేది: **26 ఫిబ్రవరి, 2026**న స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకమునకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడ మేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారికి చెందవలసిన రుణ బకాయి మొత్తం **రూ. 38,39,486.90/-** మరియు వడ్డీ అదనం.

సెక్యూర్డ్ అస్సులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్‌సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

స్థిరాస్తుల వివరణ : గత రంగారెడ్డి జిల్లా, బాలానగర్ మండలం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, జీహెచ్ఎంసి కూకట్‌పల్లి సర్కిల్ క్రింద కూకట్‌పల్లి మండలం, మూసాపేట గ్రామం, సంగీత్ నగర్‌లో గల సర్వే నెం. 154/బి లో ప్లాట్ నెం.లు 11 & 12 భాగంపై ఇ.నెం.లు 5-7-9/2 & 5-7-9 పై నిర్మించిన 612 చ.గ.లలో 28.50 చ.గ.ల విస్తీర్ణం భూమి అవిభాజ్యవాటాతోపాటు 1300 చ.అ.ల బిల్టప్ ఏరియా (కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్‌తో కలిపి) "గ్రేస్ ఓక్స్" నాలుగవ అంతస్తులో పూర్తయిన ప్లాట్ నెం. 404 యూనిట్. **భూమి సరిహద్దులు: ఉత్తరం:** పొరుగు వారి భూమి, **దక్షిణం:** 30' వెడల్పు రోడ్డు, **తూర్పు:** 30' వెడల్పు రోడ్డు, **పడమర:** పొరుగు వారి భూమి. నాలుగవ అంతస్తులో ప్లాట్ నెం. 404 కోసం సరిహద్దులు: **ఉత్తరం:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం, **తూర్పు:** ఖాళీ ప్రదేశం, **పడమర:** కారిడార్.

తేది: 26.02.2026 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం : హైదరాబాద్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
LIC HFL
ప్లాట్ 201, 2వ అంతస్తు, శ్రీకృష్ణ స్క్వేర్ బిల